సీనియర్ సిటిజన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

- రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

మాట్లాడుతున్న హరి అశోక్ కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా, డివిజన్, మండల, గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పుస్తకాలను హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్‌లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి, భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అన్ని ప్రభుత్వ ప్రైవేట్ దవాఖానల్లో ఉచిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, కోశాధికారి ప్రకాశ్ రావు, అశోక్ రావు, కే సత్య నారాయణ, బొబ్బాటి కరుణ, విట్టల్, రాజ్ గోపాల్ చారి, గ్రామాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★Wanted interior site supervisor with 2-3 years experience to work at Raja Theatre, Karimnagar Contact no. 8121021251, hr.corp@asiancinemas.in
NT-mb swamy

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

CHANGE OF NAME

★I, PUJA BHANWARLAL RINWA, R/o. 1-5-287, Kaman road, Karimnagar, TS, Have changed my name as PUJA NIKUNJ VYAS, W/o. NIKUNJ VYAS
NT-311984

★I, PRIYA RAMAVTAR JOSHI, R/o. 1-5-287, Kamanroad, Karimnagar, TS, Have changed my name as PRIYA VYAS, W/o. ABHISHEK VYAS
NT-311984

★Maggidi Madhukar S/o. Maggidi Eshwara Chary, H.No. 1-1-53/27, Chilukawada Town & Mandal, Jagitiyal Dist, my Name was changed as Maggidi Likhith S/o Maggidi Eshwara Chary.
NTK-311160

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

గంగాధర్ (ఫైల్)

మారుతీనగర్ (మల్లాపూర్), ఏప్రిల్ 12 : మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామ శివారులో శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మాదం గంగాధర్ (32) మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రాఘవపేట గ్రామానికి చెందిన గంగాధర్ మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై సిరిపూర్ నుంచి రాఘవపేటకు వస్తుండగా రాఘవపేట గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయాడు. తీవ్రగాయాలపాలైన గంగాధర్‌ను నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గంగాధర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. గంగాధర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 12 : పట్టణంలోని అల్లమయ్య గుంట ప్రాంతానికి చెందిన మోటం సాయిలు (58) ఉరేసుకొని గురువారం అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, మోటం సాయిలు ప్రతిరోజూ మద్యం తాగి ఇంటికి వచ్చేవాడు. దీంతో కుటుంబ సభ్యులు రోజూ మద్యం తాగితే అనారోగ్యానికి గురవుతావని కాలనీలో పరువుపోతుందని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన సాయిలు ఇంటి ముందు రేకుల షెడ్డులో రాడ్‌కు ఉరివేసుకున్నాడు. సాయిలు కుమారుడు మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

వాగ్దానాలను మరిచి రాముడి పేరుతో రాజకీయం

కోరుట్ల, ఏప్రిల్ 12: ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇచ్చిన వాగ్దానాలను మరిచి శ్రీరాముడి పేరుతో ఓట్ల రాజకీయాలకు తెరలేపాడని నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ రాజధానిలో రైతులు పంట ఉత్పత్తుల కనీస మద్దతు ధర కోసం సంవత్సర కాలంగా ధర్నాలు చేస్తున్నా బీజేపీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతు అదాయాన్ని రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ పెట్టుబడి రెట్టింపు చేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ అధ్యక్షురాలు జ్యోతి, నాయకులు సుజిత్‌రావు, కొమ్‌రెడ్డి కరం, కృష్ణారావు, గంగాధర్, రాజం, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ మాఫీ

పెగడపల్లి , ఏప్రిల్ 12 : పెగడపల్లి మండలానికి సంబంధించి రుణాలు తీసుకుని, వడ్డీతో సహా చెల్లించిన స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రభుత్వం రూ.56.82 లక్షల వడ్డీ మాఫీని తిరిగి చెల్లించినట్లు మండల సెర్ప్ ఏపీఎం సమత పేర్కొన్నారు. మండలంలో 33 గ్రామైక్య సంఘాలుండగా, ఇందులో 734 మహిళా సంఘాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం రుణాలకు సంబంధించి చెల్లించిన వడ్డీని తిరిగి మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేసినట్లు ఏపీఎం వివరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

జగిత్యాల రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 12 : జగిత్యాల రూరల్, అర్బన్ మండలంలోని అంతర్గాం, అంబారిపేట, తాటిపెల్లి గ్రామాల్లో శుక్రవారం మండల సివిల్ సప్లై అధికారి వరప్రసాద్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉమ మహేశ్వర్‌రావు ధాన్యం కేంద్రాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరించిన తేమశాతం, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా పాసుబుక్కు, బ్యాంక్ జిరాక్స్ కాపీలు కేంద్రం వారికి ఇచ్చి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారం, విద్యాసాగర్, వీవోఏలు విజయ, పావని, శేఖర్, హారిక, కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

కొడిమ్యాల, ఏప్రిల్ 12 : మండలంలోని చెప్యాల గ్రామంలో శ్రీలక్ష్మి సరస్వతి, నమిలకొండలోని దత్తసాయి రైస్ మిల్లులను జిల్లా అడిషనల్ కలెక్టర్ పీ రాంబాబు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ 2023-24కు సంబంధించిన సీఎంఆర్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రబీ సీజన్ 2023-24 యాసంగి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన వరి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేయాలన్నారు. మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. నీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల సివిల్ సప్లయ్ డీటీ శ్రీనివాస్, మల్యాల సివిల్ సప్లయి ఇన్‌స్పెక్టర్ స్వామి సిబ్బంది ఉన్నారు.

చెప్యాల గ్రామంలో శ్రీలక్ష్మి రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న రాంబాబు

మల్యాల, ఏప్రిల్ 12 : మండలంలోని రామన్నపేట గ్రామంలో ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాంబాబు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రంలో మంచినీటి వసతితో పాటు వడదెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మల్యాల సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ స్వామి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

అలయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణం

కోరుట్ల : ప్రమాణ స్వీకారం చేస్తున్న అలయన్స్ క్లబ్ ప్రతినిధులు

కోరుట్ల, ఏప్రిల్ 12 : పట్టణంలోని సినారె కళా భవనంలో శుక్రవారం అలయన్స్ క్లబ్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ జిల్లా గవర్నర్‌గా కటుకం సురేందర్, జిల్లా ఉప గవర్నర్‌గా కైలాస నాగేశ్వరరావు, క్యాబినెట్ సెక్రటరీగా పాటిల్ ధరందీప్, ట్రెజరర్‌గా బెల్లాల ఎల్లారెడ్డి, జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా కటుకం రాజశేఖర్ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బాల చంద్రన్, ఉపాధ్యక్షుడు బాలగంగాధర శాస్త్రి, అడ్వైజర్ కటుకం రాజేంద్రప్రసాద్, వీఎం రావు, మధుసూదన్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : అయిలాపూర్ అలయన్స్ సభ్యులను సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 12 : మండలంలోని అయిలాపూర్ గ్రామ అలయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలచందర్ సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. ఈమేరకు అధ్యక్షుడిగా చాట్ల రాజారాం, ఉపాధ్యక్షుడిగా బొల్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపై పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడ్వైజర్ కట్కం రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కట్కం సురేందర్, అలయన్స్ ప్రతినిధులు ఉన్నారు.

కటుకం సురేందర్ (ఫైల్)

మేడిపల్లి, ఏప్రిల్ 12 : భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన కటుకం సురేందర్ అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా నియమితులయ్యారు. అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా నియమితులైన కటుకం సురేందర్‌కు శుక్రవారం ఉపాధ్యాయులు, అలయన్స్ క్లబ్ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు పెగపడల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ప్రచారం

పెగడపల్లి, ఏప్రిల్ 12 : పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శనివారం పెగడపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కష్టపడ్డ వారికేది ప్రాధాన్యం!

- బీజేపీ సీనియర్ నేతల ఆక్రోశం


బీర్‌పూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ సీనియర్ నాయకులు

సారంగాపూర్, ఏప్రిల్ 12: పార్టీలో మొదటి నుంచి జెండా మోసిన కార్యకర్తలకు ఎందుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు.. కొత్తగా వచ్చిన వారికే పదవులు కట్టబెడుతున్నారని బీజేపీ సీనియర్ నాయకులు ఆక్రోశాన్ని వెల్లగక్కారు. శుక్రవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్‌లో బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు బోరె నరేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నరేశ్, సీనియర్ నేతలు మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తున్న కార్యకర్తలను పక్కనబెట్టడం బాధాకరమన్నారు. సమావేశంలో సీనియర్ నేతలు జంగిలి మల్లేశం, ఇరుగదిండ్ల చిన్నయ్య, సాకపురం తిరుపతి, బసవ రాజుల సంతోష్, రవి, రఘువీరారెడ్డి, అర్జున్, రాజన్న, ప్రభాకర్, జగన్, పున్నం నాయక్, నరేశ్, సుధాకర్ ఉన్నారు.

పసుపు @ రూ.14,721

మెట్‌పల్లి, ఏప్రిల్ 12 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పసుపు ధరలు రైతులను కొంత నిరాశపర్చాయి. పసుపు కాడి రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.14,721, కనిష్ఠంగా రూ.6,012, గోళకు గరిష్ఠంగా రూ.13,100, కనిష్ఠంగా రూ.8,111, పసుపు చూరకు రూ.11,555, కనిష్ఠంగా రూ.10,001 ధర పలికింది. ఈఒక్కరోజు 403 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరగగా, ఈ సీజన్‌లో ఇప్పటివరకు మార్కెట్‌లో 26,830 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 12 : జిల్లాస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలను ఈనెల 14న సాయంత్రం ఓల్డ్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ బాల బాలికల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు 2006లోపు జన్మించిన వారు ఆధార్, బర్త్ సర్టిఫికెట్స్‌తో రావాలని పేర్కొన్నారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 12 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ యస్మిన్ భాషా ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, సమీకృత జిల్లా కార్యాలయం కలెక్టర్ కాంప్లెక్‌సలో సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ యాస్మిన్ భాషా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విధుల్లోకి పర్యవేక్షకుడు

మల్యాల, ఏప్రిల్ 12 : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని కార్యాలయంలో కొమురవెల్లి నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన నీల చంద్రశేఖర్ శుక్రవారం విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే ఆలయ ఏఈవో అంజయ్యను కలిసి ఈవో చంద్రశేఖర్‌కు సమాచారం చేరవేసి తన జాయినింగ్ ఆర్డర్‌ను అందజేసారు. కాగా ఆలయ కార్యాలయంలో సూపరింటెండెంట్ల సంఖ్య మూడుకు పెరిగింది.

కోఆప్షన్ సభ్యుడికి బీఆర్ఎస్ నేతల రంజాన్ శుభాకాంక్షలు

కో ఆప్షన్ రఫీ నివాసంలో జడ్పీ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ నాయకులు

కథలాపూర్, ఏప్రిల్ 12 : మండలంలోని దుంపేట గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీకి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత,బీఆర్ఎస్ నాయకులు లోక బాపురెడ్డి శుక్రవారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు తినిపించారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు గుండారపు గంగాధర్, నాంపెల్లి లింబాద్రి, సోమ దేవేందర్‌రెడ్డి, బొడ్డు బాలు, చుక్క దేవరాజం, శంకర్ ఉన్నారు.

పోలీస్ బలగాల ఫ్లాగ్ మార్చ్

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ధర్మపురి, ఏప్రిల్ 12 : ధర్మపురి పట్టణంలోని వీధుల్లో శుక్రవారం సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఎస్పీ ఆదేశాల మేరకు కవాతు నిర్వహించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. ఇక్కడ ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్‌రావ్, ఎస్సీ డీఎస్పీ రవీంద్రకుమార్, ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్‌కుమార్, సతీశ్, ఉమాసాగర్, శ్రీధర్‌రెడ్డి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ గార్డ్స్ ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు


పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

జగిత్యాల, ఏప్రిల్ 12 : జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో 18 ఆవులకు 396 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల రూరల్ మండలం ప్రత్యేకాధికారి, పశువైద్యశాఖ డాక్టర్ బోనగిరి నరేశ్ పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు టీకాల గురించి వివరించారు. రైతులు ప్రతి ఒక్కరూ పాడి గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, ఆఫీస్ సబార్డినేట్లు రాజు, గంగయ్య, అనిత, వెంకటమ్మ, కార్యదర్శి అజయ్, గ్రామ కారోబార్ పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

జగిత్యాల, ఏప్రిల్ 12: మరమ్మతు పనుల నేపథ్యంలో జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిధిలోని తులసీనగర్, ఇస్లాంపుర, గాంధీనగర్, ఇంద్రనగర్, నిజామాబాద్ రోడ్, ఖిల్లాగడ్డ, తీన్‌ఖని, రహమత్‌పుర, దగ్గులమ్మ ఏరియా, ప్యారబైస్ట్రీట్, ఈద్గా, తెనుగువాడ, ఉప్పరిపేట, గీతావిద్యాలయం, బీట్ బజార్, వాణీ నగర్, హౌసింగ్‌బోర్డు, శ్రీనగర్ కాలనీ, రాజేశం గుట్ట, ఎలుకబావి ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ ఉండదని ఏఈఈ రహీం తెలిపారు. 33/11కేవీఎస్ఎస్ తారకరామనగర్ పరిధిలోని టీఆర్ నగర్, ధరూర్, నర్సింగాపూర్, వంజరిపల్లి, 33/11కేవీఎస్ఎస్ మోతే ఉప కేంద్రం పరిధిలో మోతే, గొల్లపల్లి, వెల్దుర్తి, 33/11 కేవీఎస్ఎస్ చల్‌గల్ పరిధిలోని చల్‌గల్, మోరపల్లి, చెర్లపల్లి గ్రామాల్లో ఉదయం 8:30 గంటల నుంచి 10:30 వరకు కరెంట్ ఉండదని ఏఈ దొంతి శ్రీధర్ పేర్కొన్నారు. జగిత్యాల టౌన్-1 సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాలలోని రాంబజార్, పురాణిపేట, కరీంనగర్ రోడ్డు, గణేశ్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, అంగడిబజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్‌సైడ్, కృష్ణానగర్, ఆరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి, సాయిరాంనగర్, గోవింద్ పల్లి, శ్రీరాంనగర్, వెంకటాద్రినగర్‌లో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు 33/11 కేవీ విద్యానగర్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జిల్లా కేంద్రం పరధిలోని తహసీల్ చౌరస్తా, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా, పోచమ్మవాడ, బ్రాహ్మణవాడ, విద్యానగర్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల, రాజీవ్ చౌక్, ధర్మపురి బైపాస్ రోడ్, గాయత్రి దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, విజయపురి, దయాల్ నగర్, బైపాస్ రోడ్, సీతారాం నగర్ కాలనీ, బుక్కవాడ, శివ వీధి, టవర్ సర్కిల్, గంజ్ వీధి, కొత్తవాడ, బీరయ్య గుడి ప్రాంతం, శంకులపల్లి , సూతారి పేట, ఖాజీపురా, ఉస్మాన్ పుర, హజారీ స్ట్రీట్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కరెంట్ ఉండదని ఏఈ సంతోష్‌కుమార్ వెల్లడించారు.

ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం

పెగడపల్లి : బతికపల్లి ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం అందజేస్తున్న కిషన్

పెగడపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని బతికపల్లి గ్రామ సమీపంలోని కొచ్చెరువు ఆంజనేయస్వామి ఆలయానికి మండలంలోని వెంగళాయిపేటకు చెందిన చెట్ల కిషన్ దంపతులు శుక్రవారం రూ.10116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ యాదవ్, ఆలయ పూజారి నాగరాజు శ్రీనివాస్, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు చాట్ల భాస్కర్, చెట్ల తిరుపతి, తాటిపర్తి అంజిరెడ్డి, చంద్రశేఖర్, స్వామి, హనుమాన్ దీక్షాపరులు ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పెగడపల్లి : బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న మిత్రులు

పెగడపల్లి , ఏప్రిల్ 12 : పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామానికి చెందిన వడుకాపురం భాస్కర్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా, అతడి మిత్ర బృందం అతడి కుటుంబానికి కొంత ఆసరాగా నిలిచారు. 1996-97 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన భాస్కర్ మిత్రులు కలిసి రూ.10 వేల నగదును శుక్రవారం అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు జక్కుల రవి, బషీరొద్దీన్, స్వర్గం గౌరయ్య, ఒల్లాల కుమారస్వామి, దూస శ్రీనివాస్, కముటం నరేశ్, పాలోజి మారుతి, పెంట సత్యం తదితరులున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్